సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,30 డిసెంబర్ 2024




# లక్ష ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమానికి సీఎం శ్రీకారం



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో ఇల్లు కట్టుకోలేని పేద ప్రజలకు ఇల్లు నిర్మించి గృహప్రవేశాలు చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో లక్ష ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొవ్వూరు నియోజకవర్గంలో ప్రారంభించడం జరుగుతుందని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. జనవరి మూడో తేదీ కొవ్వూరు పట్టణంలోని స్పెక్ లేఅవుట్‌లో గృహ ప్రవేశాల కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానుండడంతో ఆదివారం ఆ ప్రాంతంలో సభా వేదిక హెలిప్యాడ్ స్థలాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలు సొంత ఇంటిలో నివసించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఉన్న ఇల్లు నిర్మించుకోలేని పేదలకు ఎల్లను నిర్మించి గృహప్రవేశాలను చేయించడం జరుగుతుందని అన్నారు. జనవరి మూడో తేదీన కొవ్వూరు పట్టణంలోని స్పెక్ లే అవుట్ నందు గృహప్రవేశాల కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి,తాళ్లపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నామా పరమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అవినీతి వల్లె విద్యుత్ భారాలు రూ.1,29,000 కోట్లు

**- విద్యుత్ ఛార్జీల పెంపు పాపం.. జగన్ దే**
**- నువ్వే చార్జీలు పెంచి.. నువ్వే ధర్నాలు చేయడం.. ప్రజలను మోసం చేయడమే కాదా..?**
**- మాజీ ఉపముఖ్యమంత్రి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప**



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** మిగులు విద్యుత్ పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలే కారణం అని మాజీ ఉపముఖ్యమంత్రి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు ఆదివారం సామర్లకోట మండలం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 5 ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారు. జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగింది. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మె.వా ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారు. దీని వల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా. మిగులు విద్యుత్ రాష్ట్రంలో నేడు ఉండేది. ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని లాభపడి ఉండేది మనరాష్ట్రం. పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జెన్ కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా నాసిరకం బొగ్గు కారణం ఉంది. నాణ్యమైన బొగ్గు తగినంత నిల్వ పెట్టుకోనందుకు 2/3 ఉత్పత్తి తగ్గింది. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక కొత్త విద్యుత్ ప్లాంటును నిర్మించలేదు. నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్‌లను సకాలంలో ప్రారంభించలేదు. దీన్ని కారణంగా చూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్తు కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చింది. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల నష్టం వచ్చింది. కూకట్ పల్లిలో హిందూజాలకు చెందిన 10 ఎకరాలు జగన్ బినామీలు కొట్టేసి అందుకు బదులుగా విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా, ఈఆర్సీ వద్దన్నా.. రూ.1400 కోట్లు హిందుజలకు ధారాదత్తం చేశారు. అధిక వడ్డీ రేట్ల వల్ల రూ.10,892 కోట్లు నష్టం వచ్చింది. సెకి ఒప్పందంలో జగన్ రూ.1750 కోట్లు లంచాలు పుచ్చుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదు అయ్యింది. ఈ సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి రూ.3850కోట్లు మొత్తం 30ఏళ్లకు లక్షకోట్లు వినియోగ దారులపై భారాలు మోపారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవార్కి బంగారు నెక్లెస్ బహూకరణ



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి అలంకరణ నిమిత్తం పెద్దాపురం వాస్తవ్యులు పడాల దుర్గారావు, లింగం సాయిచరణ్‌లు 16 గ్రా.30 మి.గ్రా. బంగా నెక్లెస్ అమ్మ వార్కి అందజేశారని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపం డితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచ ంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.


## 'ఆదిత్య' విద్యార్థినులచే స్వచ్ఛత కార్యక్రమం






**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లచే ఆదిత్య కళా శాలల చైర్మన్ ఎన్.శేషారెడ్డి ఆదేశాల మేరకు కళాశాల డైరెక్టర్ శ్రీ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మరియు ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ ప్రోత్సాహంతో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా సామర్లకోట మండలం పి.వేమవరం మరియు ఉండూరు గ్రామాలలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్ పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ కళాశాల విద్యార్థినులు పి.వేమవరం మరియు ఉండూరు పరిసర ప్రాంతాలలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం ద్వారా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులను అంతం చేయవచ్చని ఆ ప్రాంత ప్రజలకు వివరించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినులు పి.వేమవరం మరియు ఉండూరు పరిసర ప్రాంతాలలో ఉన్న వ్యర్థ పదార్థాలను, ప్లాస్టిక్ వంటి పదార్థాలను శుభ్రపరచి సమాజం పట్ల ఉన్న నైతిక భాధ్యతను తెలియపరిచారని, అలాగే జరగబోయే ప్రత్యేక సేవాశిబిరం కార్యక్రమానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తునట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఎమ్.శ్రీనివాస్, కె.నవ్య, ఫిజికల్ డైరెక్టర్ సత్యవతి మరియు అధికసంఖ్యలోఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి కాకినాడ వాస్తవ్యులు ముప్పిడి సత్యవాణి రూ.1,00,000లు విరాళం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్‌కు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో జూన్ 30వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరినారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

## శరవేగంగా రోడ్లు అభివృద్ధి



**- జొన్నాడ-మండపేట రోడ్డుపై రయ్..రయ్**
**- జొన్నాడ - కాకినాడ రోడ్డు రూ.కోటి 30 లక్షలతో పూర్తయిన మరమ్మతులు**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కోనసీమ ముఖద్వారం రావులపాలెం నుండి కాకినాడ వయా జొన్నాడ, మండపేట, రామచంద్రపురం మీదుగా వెళ్లే రోడ్డు చాల అద్వాన్నంగా ఉండేది, కానీ ప్రభుత్వం మారాక, ఆలమూరు మండలం జొన్నాడ నుంచి మండపేట వరకు అద్వానంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును రూ.కోటి 30 లక్షలతో మరమత్తులు జరిగాయి. గత కొంతకాలంగా ఈ రోడ్డు పెద్దపెద్ద గోతులు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుండేది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై ప్రయాణం ఒక సాహసంగా మారింది. వైసీపీ హయాంలో వేలాదిమంది విన్నవించుకున్నారు రోడ్డు వేయించండి మహాప్రభో అని, కానీ ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇక్కడ ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, మండపేట పరిధిలో ఎమ్మెల్సీ తోట, మంత్రిగా తదుపరి ఎంపీగా బోస్‌కి కూడా ఆయా నియోజకవర్గాల నాయకులు మొఱపెట్టారు. అధికారులు, నాయకులు పెడచెవిన పెట్టారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన మొదట్లో రావులపాలెం కొత్తపేట వెళ్లే రోడ్డు తొమ్మిది కిలోమీటర్ లు వేశారు, తదుపరి రావులపాలెం, ఊబలంక, కొమరాజులంక, వెదిరేశ్వరం, రావులపాడు చుట్టూ మాత్రమే వేశారు కానీ మిగిలినవి శంకుస్థాపనల వరకు తీసుకెళ్లి వదిలారు. ఇటువంటి పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ రోడ్డు మరమ్మత్తులకు హామీ ఇచ్చింది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రతిష్టత్మకంగా ఈ రోడ్డు పనులను చేపట్టారు. జొన్నాడ నుంచి గుమ్మలేరు వరకు రూ.70 లక్షలతో మరమ్మత్తులు పూర్తి చేయగా అక్కడ నుంచి మండపేట వరకు రూ.60 లక్షలతో ఈ పనులు పూర్తి కావచ్చాయి. మొత్తం ఈ రోడ్డు పనులు పూర్తి స్థాయిలో జరిగి ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. ఈ రోడ్డుపై ప్రస్తుతం ప్రయాణిస్తున్న వాహన దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నియోజకవర్గంలోని కనెక్టవిటీ రోడ్లు అన్నిటికి మరమ్మత్తులు ముమ్మరంగా జరగడం పట్ల కూడా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వేద శ్రవణం శుభకరం - రాయప్రోలు





కాకినాడ, మేజర్‌న్యూస్ : వేద శ్రవణం ద్వారా అంతా శుభం జరుగుతుందని, ప్రతిఒక్కరూ వేద స్వస్తి వంటి అపూర్వ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వేద విజ్ఞాన ప్రతిష్టాన వేద విభాగ అధ్యక్షులు పండిత రాయిప్రోలు ప్రసాద్ శర్మ కోరారు. శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘ వేదవిభాగ చైర్మన్ తనికెళ్ళ రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక రామారావుపేటలోనున్న ప్రతిష్టాన కార్యాలయంలో వేద స్వస్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పండిత రాయప్రోలు ప్రసాద్ శర్మను సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి ప్రొద్దుటూరు బాలాజీ విశ్వనాధ్, కోశాధికారి కప్పగంతుల సాయిరాం శర్మ లు ఘనంగా సత్కరించగా నూతన వస్త్రంతో యాతగిరి మద్వేర సత్కరించారు. ఈ సందర్భంగా రాయప్రోలు మాట్లాడుతూ వేదాలు మానవ ప్రపంచానికి మార్గదర్శకాలని దానిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మానవ జన్మ సార్ధ కథతో పాటు మానవ జీవిత ఆయన అన్నారు.

సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ వేద స్వస్తి అనే మహత్తర కార్యక్రమాన్ని ప్రతినెలా కొనసాగించాలన్న లక్ష్యంతో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ఇది ఐదవది కావడం అందునా వేద విజ్ఞాన ప్రతిష్టాన ప్రాంగణంలో నిర్వహించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకుంటూ, ప్రతి నెల వేద స్వస్తి కార్యక్రమంలో రాయప్రోలు వంటి వారు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మార్గశిర మాస సందర్భంగా సమాఖ్య అధ్యక్షులు, పండితులు గరిమెళ్ళ లక్ష్మీనారాయణ శర్మ దంపతుల ఆధ్వర్యంలో అందరికీ శీతాకాల మాస ధర్మాన్ని అనుసరిస్తూ అందరికీ ప్రత్యేక దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో నాగ మహాశయ, ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణ మూర్తి, సంయుక్త కార్యదర్శి మరల జగన్నాథ శర్మ, సమాఖ్య కార్యనిర్వహక అధ్యక్షులు పరశురామ్, సుబ్బారావుతో పాటు పలువురు పాల్గొన్నారు. వేద స్వస్తిలో పాల్గొన్న పండితులను సత్కరించి వారి నుండి ఆశీర్వాదములు అందరూ పొందారు.

## నూతన సంవత్సర వేడుకలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు -సిఐ పి.విశ్వం



కొవ్వూరు, మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విశ్వం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించే నూతన సంవత్సర వేడుకలపై కొవ్వూరు సర్కిల్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10 గంటల వరకు మాత్రమే వ్యాపారాలు నిర్వహించాలని అన్నారు. రాత్రి పది దాటిన తర్వాత యువత రోడ్లపైకి రారాదని, ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తూ వేడుకలను నిర్వహించరాదని తెలిపారు. లౌడ్ స్పీకర్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు ముందస్తుగా పోలీస్ వారి అనుమతిని పొందాలని తెలిపారు. ముఖ్యంగా యువత రోడ్ల పైన అసభ్యంగా ప్రవర్తించడం, ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తీసి ద్విచక్ర వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపిన వారిపై పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. యువత మద్యం సేవించి రోడ్లపై విచ్చలవిడిగా తిరగకుండా కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.

## 2011 సర్వే ఆధారంగా కులగణన చేపట్టాలి

**- ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ డిమాండ్**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** మాదిగలను, మాదిగ ఉప కులాలను, మాలలుగా చిత్రీకరించి గత వైయస్సార్ ప్రభుత్వం కుల గణన సర్వే ఆధారంగా కాకుండా 2011 సంవత్సరంలో నిర్వహించిన కుల గణన సర్వే ప్రకారం వర్గీకరణ జరిపించాలని ఉత్తర కోస్తా జిల్లాల ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ అన్నారు. ఆదివారం కొవ్వూరు ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ గత ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో చేపట్టిన కుల గణనలో మాదిగలను, మాదిగ ఉపకులాలను మాలలగా చిత్రీకరించి సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇలా చేయడం వలన మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా సాధించిన కులం వర్గీకరణ ఫలితం మాదిగ కులాలకు దక్కకుండా పోతుందన్నారు. ప్రభుత్వం డిసెంబర్ 31 నాటికి కుల గణన సర్వే పూర్తి చేయాలని ప్రకటించడం జరిగిందని, కుల గణనలో జరిగిన తప్పులను సరిదిద్ది మాదిగలకు న్యాయం జరగాలంటే కుల గణన గడువు తేదీని పెంచాలని అన్నారు. 2011 సర్వే ఆధారంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరిగేటి కాంతరాజు, గెడ్డం వినోద్, ముప్పిడి డానియల్, మనెల్లి నాని, కొక్కిరపాటి వెంకటేష్, గాలింకి రాము, గెడ్డం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి గణేష్ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** జగ్గంపేట శ్రీ సాయి గణేష్ ఆటో యూనియన్ కాకినాడ రోడ్డు కాట్రావులపల్లి స్టాండ్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. యూనియన్ స్థాపికులు కాటే చిన్నబాబు, చీకట్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐలను ఆటో యూనియన్ నాయకులు సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కమిటీ ఎన్నికలో గౌరవాధ్యక్షులుగా గొర్రెల రమణ, అధ్యక్షులుగా మంజేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మల్లవరపు దొరబాబు, కార్యదర్శిగా బూర్లు సత్తిబాబు, జాయింట్ కార్యదర్శిగా ఇమ్మెళ్ల గంగాధర్, కోశాధికారిగా అప్పికొండ వెంకన్న బాబు, సభ్యులు నీతి పూడి చంటి, దుంగా సింహాచలం, వానశెట్టి విజయ్, గింజాల లోవరాజు, బత్తిన వీరబాబు, చేవా చిన్నోడు, ఎన్నికయ్యారు.

## 30, 31 తేదిలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 30, 31 తేదిలలో ప్రధానమైన 132 కెవి పెద్దాపురం – పాయకరావుపేట లైన్‌ను మార్పు చేయుటలో భాగంగా పెద్దాపురంలో కొన్ని ఏరియాలలో మరియు చుట్టుప్రక్కల ఏరియాలైన సిరివాడ, వడ్లమూరు, చివర రాగంపేటలలో ఉదయం 9 నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని పెద్దాపురం, కాకినాడ ఎపిఇపిడి సిఎల్ ఇఇలు ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్, ఖాజా రహ్మతుల్లాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ విద్యుత్ వినియో గదారులు సహకరించాలని వారు కోరారు.

## యూ.సి.ఎం.ఎ.ఎస్ అబాకస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** యు.సి.ఎం.ఎ.ఎస్. అబాకస్ అకడమీ పెద్దాపురం విద్యార్థులు అబాకస్‌లో అత్యున్నతమైన ప్రతిభ కనబరిచారు. దీనిలో భాగంగా పెద్దాపురం పట్టణంలోని స్థానిక రామారావుపేటలో గల వైభవ్ లేఅవుట్ నందు యు.సి.ఎం.ఎ.ఎస్. ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ వి.ఎన్.రాజు ఆధ్వర్యంలో బెస్ట్ పెర్ఫామెన్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి.శ్రీలలిత, యు.సి.ఎం.ఎ.ఎస్. స్టేట్ కోఆర్డినేటర్ ఎం.శ్రీకాంత్‌లు పాల్గొని మాట్లాడుతూ అబాకస్ నేర్చుకోవడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత, తార్కిక ఆలోచన, స్థిరత్వం పెరుగుతాయని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణి చేశారు. ఈ అకాడమీ విద్యార్థి ఎన్.జశ్వంత్‌కు స్టేట్ లెవెల్ బెస్ట్ పెర్ఫామెన్స్ అవార్డు దక్కడంతో విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

## "జెసాప్" తూర్పు అధ్యక్షుడుగా శ్రీనివాస్

**- కార్యదర్శిగా దొరబాబు**
**- గౌరవ అధ్యక్షులుగా డా. శివన్నారాయణ రెడ్డి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్వసభ్య సమావేశంలో జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరు కాగా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎంపికైంది. జెసాప్ గౌరవ అధ్యక్షులుగా డా. శివన్నారాయణ రెడ్డి, గౌరవ సలహాదారులుగా భమిడి పాటి దత్తు, మంగా వెంకట శివరామకృష్ణ లను ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా మట్టపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వినయ్ ప్రసాద్, మంతెన శ్రీనివాస్ వర్మ, కార్యదర్శిగా దొరబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.వి.సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీగా ఎస్.వి.ఎల్.రెడ్డి, ఐ.శ్రీనుబాబు, కోశాధికారిగా బి.వెంకట్‌లు ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా కే.ధర్మరాజు, సుబ్రహ్మణ్యం (సుబ్బు), ఫిరోజ్, డి.వి.కిరణ్, అచ్యుత్, వినయ్, కె.రాంబాబు తదితరులు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, రామచంద్రపురం, రాజమండ్రి, కోనసీమ, ఏజెన్సీ ప్రాంతాలకు సమాన ప్రాతినిధ్యం ఉండేలా కమిటీ ఎంపికైంది.

## స్వర్ణ దేవాలయంలో జన్మదిన వేడుకలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన స్వర్ణదేవాలయం నందు బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి. ఆర్.ఇమ్మానుయేల్‌రాజ్ జన్మదినం పురస్కరించుకుని ఆదివారం జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు, దైవజనులు పాల్గొని రెవ.డా.జి.ఆర్.ఇమ్మా నుయేల్‌రాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ.డా.జార్జ్ శ్రీమంతుల, రెవ.డా.సతీష్ కుమార్, రెవ.విల్సన్‌కుమార్, రెవ.ఎం.ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రూరల్ మండలం అధ్యక్ష ఎన్నిక



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షుని నియామకం ఆదివారం జరిగింది. అధ్యక్ష ఎన్నికలు భాగంగా ఇద్దరు అభ్యర్థులు అధ్యక్ష స్థానానికి రెండు నామినేషన్లు దాఖలు చేయగా ఈ ఇద్దరు అభ్యర్థులలో నీలి సురేష్, గరికి నాగు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ ఇద్దరు నామినేషన్ దాఖలు చేయగా ఒక అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అంతిమంగా నీలి సురేష్ ను ఏలేశ్వరం రూరల్ మండలం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. యొక్క ఏలేశ్వరం రూరల్ రిటర్నింగ్ ఆఫీసర్ ఊటా వీరబాబు, జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కామినేని జయశ్రీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మట్టా మంగరాజు ఏలేశ్వరం రూరల్ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికైన ధ్రువీకరణ పత్రం ఊటా వీరబాబు ఇచ్చి అధ్యక్షునిగా నీలిసురేష్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి.వెంకట్రావు ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు పైలా సుభాష్ చంద్రబోస్ ఏలేశ్వరం టౌన్ అధ్యక్షులు పైలా అయ్యప్ప పతివాడ వేంకటేశ్వర రావు తదితరులు ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం రూరల్ పూర్వ అధ్యక్షులు కురాకుల రాజా తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ ఎక్స్‌పో ద్వారా ప్రజలకు బహుళప్రయోజనం - విజయకృష్ణ



కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ నగరంలో నిర్వహించనున్న ఎక్స్‌పో ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని క్రెడయ్ కాకినాడ శాఖ అధ్యక్షులు కె.విజయ కృష్ణ అన్నారు. స్థానిక సరోవర్ పోర్టుకో సమావేశ మందిరములో ఆదివారం క్రెడయ్ కాకినాడ కార్యవర్గం రెండవ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. విజయ్ కృష్ణ మాట్లాడుతూ జనవరి 24 నుండి మూడు రోజులపాటు స్థానిక ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్ లో ఆరవ క్రెడయ్ హోమ్ ఎక్స్‌పో భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రదర్శన ద్వారా నిర్మాణాలు చేపట్టిన గృహ యజమానుల తో పాటు బిల్డర్స్‌కి ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. భవన నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గృహ యజమానులు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి సదవకాశముగా ప్రస్తావించారు. నిర్మాణ రంగానికి సంబంధించిన అన్ని విభాగాలు ఒకే ప్రాంతంలో వుండటం వాటి పరిశీలన మరియు వాటి వినియోగం తాలూకు సామర్థ్యాన్ని అవగాహన చేసుకోవడానికి ప్రజలకు మంచి అవకాశం అని ఆయన అన్నారు. భవిష్యత్తుల భవననిర్మాణాలు ఎలా చేపట్లాలి అనే అంశం కూడా ఈ ఎక్స్‌పో ద్వారా తెలుసుకోవడానికి ఈవేదికను సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం వుంటుందన్నారు. సైటు గాని ప్లాటు గాని కొనుగోలు చేసే విషయంలోనూ ఈ ఎక్స్‌పో సందర్శించి సందేహాలు నివృత్తి చేసుకోవడానికి ఆయా కంపెనీల ప్రతినిదులు తప్పక సహకరిస్తారని అందుకే ఈఎక్స్‌పో ను ప్రజలముంగిట తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో జాతీయ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన నిర్మాణరంగ సంస్థల తాలుకు ప్రదర్శనలు కూడా ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. నేడు నిర్మాణ రంగానికి అనేక ప్రోత్సాహకాలు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలకు చెందిన సంస్థలు ప్రోత్సహిస్తున్నప్పటికీ వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలన్న విషయాలను ప్రజలు నేరుగా అడిగి తెలుసుకోవడానికి ఉత్తమమైన వేదికగా ఆయన చెప్పారు.

గృహ మరియు ప్లాటు నిర్మాణాలకు అవసరమైన లోన్ కొరకు కూడా ఈ ఎక్స్‌పోలో అన్ని బ్యాంకులు వాటి తాలుకు ప్రతినిధులు ప్రత్యేక స్టాల్స్ రూపంలో అందుబాటులో వుంటారని చెప్పారు. ఈ ప్రదర్శన విజయవంతం చేయడానికి క్రెడయ్ కాకినాడ కమిటీ సభ్యులు మరియు క్రెడయ్ కాకినాడ అసోసియేషన్ సభ్యులందరూ సహాయ సహకారాలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో చైర్మన్ నెక్కంటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి టీవీ రమణారావు, కోశాధికారి పురం మాణిక్యాలరావు (రాంబాబు), ఉపాధ్యక్షులు చక్రధరరావు, బసవ ప్రసాద్, దేవత శేఖర్, సంయుక్త కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య, కార్యదర్శి సుంకర సురేష్‌బాబు (పి.ఆర్), కార్యవర్గ సభ్యులు దేవరకొండ విజయ్ కుమార్, వెత్సా ఆనంద్, సత్తి రాంబాబు, ముద్రగడ లక్ష్మణ శ్రీనివాస్, పబ్బినీడి శ్రీనివాస్, నాలం రాజేష్, దేశంశెట్టి రాజా, కే.అనంత బాబు, ఏ.శ్రీనివాసరావు, అడప శ్రీనివాస్ వాసు, ఎన్.ఉదయభాను, డి.బి.వి. సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎక్స్‌పో తాలూకు ప్రత్యేక గోడ పత్రికను సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు.

## శ్రీవారిని దర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ దంపతులు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం తిరుమల తిరుపతి దేవస్థానంవారు గోవిందగిరిపై నిర్మించి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రాన్ని ఐఏఎస్ అధికారులు (దంపతులు) ఆదివారం సందర్శించారు. ఏఎస్ఆర్ (పాడేరు) జిల్లా జాయింట్ కలెక్టర్ ఎంజె.అభిషేక గౌడ, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ కెఆర్, వారి కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు నారాయణరాజు, ఆలయ సిబ్బంది, గోవిందగిరి శ్రీవారి సేవక బృందం (కో-ఆర్డినేటర్) నల్లమిల్లి వేంకట రామారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు సాయిరాంశర్మ వేద వచనాలతో ఆలయ అర్చకులు పార్థశ్రీనివాస్, శ్రీమణికంఠ ప్రత్యేక పూజలు చేసి, ఐఏఎస్ అధికారులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఎక్సైజ్ దాడులలో 600 లీ.బెల్లపు ఊట ధ్వంసం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి. అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో ఆదివారం పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలం లోని ఉప్పలపాడు గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 600 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగిందని, ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి. అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై ప్రసాదరావు, మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ముద్దాయి అరెస్ట్

**- మహిళలు, బాలికలపై లైంగిక చర్యలు, నేరాలకు పాల్పడే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం**

**- తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్**

**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం, ధవళేశ్వరం గ్రామం నందు మైనర్ బాలిక మిస్సింగ్ అయినట్లుగా ఫిర్యాదు రాగా వెంటనే ధవళేశ్వరం పోలీసు వారు పోక్సో కేసు నమోదు చేసి మైనర్ బాలిక యొక్క ఆచూకీ కనుక్కొని అందుకు కారణమైన ముద్దాయి అయిన ధవళేశ్వరం గ్రామం నందు వాడపేట చెందిన పేర్ల జాన్, సన్ ఆఫ్ లక్ష్మణ రావు, అనువానిని అరెస్టు చేయడమైనది.

## ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు





**కాకినాడి, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదివారం సేవా కార్యక్రమాలలో భాగంగా కాకినాడలో గల ఎన్టీఆర్ బీచ్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛ సంకల్ప భావంతో" స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు కాకినాడ ఎన్టీఆర్ బీచ్ లో "స్వచ్ఛభారత్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన రాజమహేంద్రవరం (సి ఓ ఎఫ్) కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బి ఎన్ ఎన్ మూర్తి ఐ ఎఫ్ ఎస్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న వంద మంది ఆదిత్య ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు రెండు వారాలకు ఒకసారి అయినా సముద్ర తీర ప్రాంతాన్ని శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ఆవరణ వ్యవస్థను రక్షించాలని తెలిపారు. తదుపరి విద్యార్థులు బృందాలుగా విడిపోయి జలచరాలకు ఇబ్బంది కలిగించే ప్లాస్టిక్ స్పూన్ లను, వలముక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి చెత్తబుట్టలో వేశారు. బీచ్ కు వచ్చిన సందర్శకులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ ఎస్ ఆర్ వరప్రసాద్, శ్రీ దీప్తి, సెక్షన్ ఆఫీసర్ నాగార్జున, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సహకారానికి ధన్యవాదాలు





**- ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా**

**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గంలో దివంగత నేత వరుపుల రాజా రాజకీయ ప్రవేశం చేసిన నాటి నుండి నేటి వరకు మా వరుపుల కుటుంబంపై చూపిస్తున్న అభిమానానికి పాత్రికేయుల సహకారం మరువలేనిదని ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీసత్య ప్రభ రాజా అన్నారు.ప్రత్తిపాడు నియోజవర్గంలో ఎమ్మెల్యే ఇంటి ఆవరణంలో పాత్రికేయుల ఆత్మీయ సమావేశం ఆమె ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ దివంగత శ్రీ పరుపులు రాజా ఆకస్మిక మరణంతో ఆరోజు భవిష్యత్తు ఒక ప్రశార్థకమైనది . నాకు నా ఇంటికి కాదని నియోజకవర్గ కుటుంబ సభ్యులైన అభిమానులకు భవిష్యత్తు ఏమవుతుందని ఎంతో మనోవేదనకు లోనయ్యానని అన్నారు. మాట్లాడుతూ ఆక్షణ%శీ% చెమ్మగిల్లిన కన్నీళ్ళతో దుఃఖ భ్రాంతులకు లోనయ్యారు. ఆయన మరణ అనంతరం పేద ప్రజలకు మమ్ములను నమ్ముకున్న ప్రజలను ఆదుకోవాలని దృక్పథంతో నేను రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. రాజా ఆశయాలు,దృక్పథం నీరు కారకూడదని అలా ప్రజలలో ఉండాలని, ఉంచాలని ఆశయంతో సేవ చేస్తున్నాను అన్నారు.ఈ ఆశయంతో ప్రజల ముందుకు వచ్చాను అన్నారు.నన్ను గౌరవించి ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతిపాడు నియోజకవర్గం చరిత్రలో ఏ శాసన సభ్యులకు రాని ఆఖండ మెజార్టీని ఇచ్చి విజయాన్ని అందుకోవడంలో మీ పాత్రికేయుల సహకారం ఉందన్నారు.మీ ప్రేమ ఆదరణ అభిమానం మర్చిపోలేనని,మీ రుణం తీర్చుకోలేనిది ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదభివందనాలు తెలియజేస్తున్నానన్నారు. భవిష్యత్తులో వెనకబడిన ప్రత్తిపాడు నియోజకవర్గాని అభివృద్ధి పథంలో నడిపించాలని,పేద ప్రజలకు అండగా నిలబడాలని ఆశయం ఉందన్నారు.అందుకు మీ అందరి సహకారాలు,సూచనలు,సహాయం అందిస్తారని ఆమె కోరారు.పాత్రికేయుల ద్వారానే ప్రజల మధ్యకి ప్రజల మనసులోకి చెడు అయినా మంచి మంచి అయినా వెళ్లాలంటే చేరాన్న మీడియా,ప్రింట్ మీడియా పాత్రికేయుల ద్వారానే సహజమవుతుందన్నారు. నియోజకవర్గంలో చివరి ఊరులో ఉన్న సాధారణ మనుషుల వరకు ప్రతి విషయాన్ని అందించగలరు అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వాటి తప్పులను,విజయాలను ఏదైనా కూడా ప్రజల మధ్యలోకి తీసుకు వెళ్లి అవగాహన కల్పించాలంటే అది మీకే సాధ్యం అవుతుందని ఆమె అన్నారు.ఊహించని పరిస్థితిలో నేను రాజకీయాల్లోకి రావడం జరిగిందని ప్రతి విషయాన్ని కూలకుషంగా అవగాహన చేసుకుని మరింత ముందుకు వెళ్లేటకు ప్రయత్నిస్తున్నానని అన్నారు.ఒక కుటుంబంలో ఉండే వ్యక్తులు మధ్య చిన్న చిన్న బేదాభిప్రాయాలు ఉంటాయని అందరు మనస్తత్వం ఒకేలాగా ఉండవని గుర్తించాలన్నారు.నియోజకవర్గంలో ఏ సమస్య అయినా నా దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తానన్నారు.అలాగే పాత్రికేయలకు ప్రభుత్వం నుంచి ఇచ్చే ఇళ్ల స్థలాల వంటి పథకాల రాయితీలను అందించుటకు,వారి సమస్యలను పరిష్కారానికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు నియోజవర్గంలో గతం వలే నా భర్త అయినా దివంగత శ్రీ వరపుల రాజ ఆశయాల మేరకు వైద్య విద్య, ఆరోగ్యానికి,పేద ప్రజలకు పేద పిల్లల చదువులకు నా వంతు సహాయ సహకారం ఉంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు యాళ్ల జగదీష్ ,పర్వత సురేష్ ,వెన్న శివ, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మీసాల రాజు,పి.చామవారం సర్పంచ్ నందమూరి రాజా,శృంగవరం గ్రామ యువ నాయకులు బొంగు నాని పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జీ తెలుగు డబుల్ బొనాంజా..

**- సరిగమప పార్టీకి వేళాయెరా డిసెంబర్ 31 రాత్రి 10 గంటలకు,**

**- సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న ప్రారంభం ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు..**




**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోదభరిత కార్యక్రమాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన 'సరిగమప పార్టీకి వేళాయెరా' కార్యక్రమాన్ని డిసెంబర్ 31, రాత్రి 10 గంటలకు ప్రసారం చేయనుంది. ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆకట్టుకునే అంశంతో సాగే చామంతి సీరియల్ను నూతన సంవత్సర కానుకగా అందిస్తోంది. 'సరిగమప పార్టీకి వేళాయెరా' డిసెంబర్ 31, సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న(బుధవారం) ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు, మీ జీ తెలుగులో..! చలాకీ అమ్మాయి అయిన చామంతి(మేఘనా లోకేష్) తన కుటుంబంతో ఊరిలో జీవిస్తుంది. చామంతి కుటుంబం ఆ ఊరిలో జమీందారీ ఇంట్లో నమ్మకంగా పని చేస్తుంది. చామంతి తండ్రి - రామచంద్రయ్య (ప్రభాకర్), తల్లి మూగ. చామంతి అక్క రోజా వాయుపుత్ర ఎయిర్లైన్స్లో ఎయిర్ హోస్టెస్గా పనిచేస్తుంది. ఇక జమీందారీ కుటుంబ సహాయంతో ఎదిగిన వ్యక్తి వాయుపుత్ర ఎయిర్లైన్స్ ఎండి హర్షవర్ధన్. అరుణ్, ప్రేమ్ హర్షవర్ధన్ వారసులు. పల్లెటూర్లో ఉండే చామంతి హైదరాబాద్ ఎలా చేరుకుంది? చామంతి, ప్రేమ్ మధ్య ప్రేమ ఎలా చిగురిస్తుంది? రోజా హర్షవర్ధన్ ఇంటికి ఎలా చేరుకుంటుంది? వంటి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే చామంతి సీరియల్ చూడాల్సిందే. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథాంశంతో చామంతి సీరియల్ ప్రేక్షకులను అలరించనుంది.

ఇటీవల ఖమ్మం వేదికగా జీ తెలుగు నిర్వహించిన న్యూ ఇయర్ స్పెషల్ ఈవెంట్ సరిగమప పార్టీకి వేళాయెరా కార్యక్రమాన్ని 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రసారం చేస్తోంది. యాంకర్ రవి, లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీగాయకులు జీ తెలుగు సీరియల్ నటీనటులతో పోటీపడ్డారు. మేఘసందేశం సీరియల్ నుంచి గగన్ (అభినవ్), భూమి (భూమిక), నిండు నూరేళ్ల సావాసం సీరియల్ నుంచి అమరేంద్ర (రిచర్డ్ జోస్), అరుంధతి (పల్లవి గౌడ), భాగమతి(నిసర్గ గౌడ), చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ నుంచి మిత్ర (రఘు), లక్ష్మి (మహి గౌతమి) తదితరులు పాల్గొని అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన దివ్యాంగులను ప్రోత్సహించింది జీ తెలుగు. 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలుకుతూ అభిమానుల కోలాహలంతో సాగిన ఈ కార్యక్రమాన్ని మీరూ మిస్ కాకుండా చూసేయండి.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం - పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆదివారం అన్నప్రసాద వితరణ దాతలు గొల్లపల్లి ధర్మరాజు (రాజమహేంద్రవరం), మంగిపూడి కళ్యాణ్‌రామ్, టంకశాల రామకంఠ శేషగిరిరావు (హైదరాబాద్) వారి సహకారంతో నిర్వహించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి,ఆసాదులురాయ రామచంద్ర ప్రసాద్ (నాని),రాయవిజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురు మహిళలకు సురక్షితంగా ప్రసవం

**- డాక్టర్ యామిని ప్రియ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని లోతట్టు ప్రాంతాలైన ఓగిపాలెం, వాతంగి గ్రామాలకు చెందిన ఇరువురు గర్భిణీలకు ప్రసవం జరిగి తల్లి బిడ్డలు సురక్షితంగా ఉన్నట్లు వైద్యాధికారి యామిని ప్రియా అన్నారు. చిన్నారి, మీనాక్షిలను 108లో శనివారం రాత్రి జడ్డంగి పీహెచ్ సికి తీసుకురాగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఫ్రీ డెలివరీ జరిగినట్లు డాక్టర్ యామిని ప్రియా తెలిపారు.

## 2920 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

**- ఏవో చక్రధర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలో ఇప్పుటి వరకు 2920 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి చక్రధర్ శనివారం తెలిపారు. మండలంలోఈ యాడాది 3000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా 4500 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి రావచ్చు అన్నారు.

## మరో రోజులో మొదలవబోతున్న పండుగ కళ





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఇది సంక్రాతి నెల, ధనుర్మాసపు నెల, హరిదాసు సంకీర్తనలు తెల్లవారు జామున వినిపించే నెల, మరో రెండు రోజుల్లో, ఆంగ్ల నూతన సంవత్సరం వచ్చే నెల, పెద్ద పండగ వచ్చే నెల జనవరి, ఇల్లంతా అలికి ముగ్గులెట్టుకునే పండగ నెల, రైతుల లోగిళ్లు ధాన్యపు సిరులు పంట చేతికి అంది వచ్చే నెల. ఆనందంగా ఉండే నెల ఇదే.ధాన్యం ఇంటికి వచ్చే నెల, ఇదే ధాన్యం అమ్మిన సొమ్ము ఇంటికి వచ్చే నెల, ఇదే ధాన్యంతో మరో పంటకు విత్తు నాటే నెల, ఇంట్లో పిల్లలకు కొత్త బట్టలు, కొడుకు అల్లుళ్లకు సూటు బూటు, కూతురు కోడళ్ళకు చీర రవిక, తల్లి దండ్రులకు పంచె లాల్చీ, కోక కొని కుట్టించుకొనే పండగ నెల ఇదే. దర్జీలకు చేతినిండా పని ఇచ్చే పండగ నెల కూడా ఇదే. హరిదాసులు వచ్చే నెల ఇదే, వారి ఆకలి తీర్చి సంవత్సరం పొడుగునా దాచుకునే గింజలు వచ్చే నెల, అరిసెలు వండుకునే నెల ఇదే, ధాన్యపు సిరులతో పోకుండలు, జంతికలు, సున్నుండాలు చేసి కొత్త అల్లులకు వండి పెట్టె నెల, చలి మంటలు వేసుకొనే నెల ఇదే, పట్టణాలు, దేశాలు, విదేశాల్లో నుండి పుట్టింటికి గ్రామీణ ప్రాంతాలకు చేరి పట్టణాలు ఖాళీచేసి నెల ఇదే, సెలవులకి ఊర్లు తిరిగే నెల ఇదే.కొత్త సినిమాలు వచ్చే పండగ ఇదే. కోడి పందాలు వేసుకునే పండగ ఇదే.

రంగవల్లులు రథం ముగ్గులు ఇంటి ముంగిట వీధంతా వేసుకునే పండగ నెల ఇదే. ఆవు పేడతో గొబ్బెమ్మ పెట్టి దానికి ముద్ద బంతి పూలు, కూరగాయలతో అలంకరించే నెల ఇదే, జూదం ఎక్కువ ఆడేది

ఈ పండుగ నెల సంక్రాంతి పండక్కే. అరిసెలు జాడీలో పెట్టి అటక మీద దాచుకొనే రోజులు ఇవే. పిల్లలకు అంట కత్తెర వేసిన నాయిబ్రాహ్మణులకు అర బస్తా వడ్లు రైతులు ఇచ్చేది ఈ పండక్కే. ఇంటి బట్టలు ఉతికే రజకులకు బస్తా వడ్లు, పిండి వంటలు ఇచ్చేది ఈ పండక్కే, పంచాయితీలో ఫ్యూన్ దగ్గర నుండి పీఎం పేషీలో పనిచేసే, దేశంలో పని చేసే ప్రతి కార్మిక కర్షక శ్రమజీవులకు మాములు ఇచ్చే నెల, పిల్లలకి బోగిపళ్ళు పొసే నెలే ఇది. ఇవన్నీ ఒకప్పటి పల్లెటూరు పిల్లలు అనుభవించిన మరుపురాని మధుర జ్ఞాపకాలు. మరల మరల వస్తాయి..అదే జనవరి నెల. మరో రోజులో.